# The Fourth Book of Moses, called Numbers

# సంఖ్యా కాండము

## సంఖ్యా కాండము 1వ అధ్యాయము

### ఇశ్రాయేలీయుల వంశముల సర్వసమాజసంఖ్య

1 వారు ఐగుప్తుదేశమునుండి బయలువెళ్లిన రెండవ సంవత్సరము రెండవ నెల మొదటి తేదిని, సీనాయి అరణ్యమందలి ప్రత్యక్షపు
గుడారములో యెహోవా మోషేతో ఇట్లనెను 2-ఇశ్రాయేలీయుల వంశముల చొప్పున వారి వారి పితరుల కుటుంబములనుబట్టి వారి
వారి తలలచొప్పున మగవారినందరిని లెక్కించి సర్వసమాజసంఖ్యను వ్రాయించుము. 3 ఇశ్రాయేలీయులలో సైన్యముగా వెళ్లువారిని,
అనగా ఇరువది యేండ్లు మొదలుకొని పైప్రాయముగం వారిని, తమ తమ సేనలనుబట్టి నీవును అహరోనును లెక్కింపవలెను.
4 మరియు ప్రతి గోత్రములో ఒకడు, అనగా తన పితరుల కుటుంబములో ముఖ్యుడు, మీతో కూడ ఉండవలెను. 5 మీతోకూడ ఉండ
వలసినవారి పేళ్లు ఏవేవనగా-రూబేను గోత్రములో షె దేయూరు కుమారు డైన ఏలీసూరు; 6 షి మ్యోను గోత్రములో సూరీషద్దయి
కుమారుడైన షెలుమీయేలు 7 యూదా గోత్రములో అమ్మీనాదాబు కుమారుడైన నయస్సోను 8 ఇశ్శాఖారు గోత్రములో సూయారు
కుమారుడైన నెతనేలు 9 జెబూలూను గోత్రములో హేలోను కుమారుడైన ఏలీయాబు 10 యోసేపు సంతానమందు, అనగా ఎఫ్రాయిము
గోత్రములో అమీహూదు కుమారుడైన ఎలీషామాయు;మనష్షే గోత్రములో పెదాసూరు కుమారుడైన గమలీయేలు 11 బెన్యామీను
గోత్రములో గిద్యోని కుమారుడైన అబీ దాను 12 దానుగోత్రములో ఆమీషద్దాయి కుమారుడైన అహీయెజెరు 13 ఆషేరు గోత్రములో
ఒక్రాను కుమారుడైన పగీయేలు 14 గాదు గోత్రములో దెయూవేలు కుమారుడైన ఎలాసాపు 15 నఫ్తాలి గోత్రములో ఏనాను
కుమారుడైన అహీర అనునవి 16 వీరు సమాజములో పేరుపడినవారు.వీరు తమ తమ పితరుల గోత్రములో ప్రధానులు ఇశ్రాయేలీయుల
కుటుంబములకు పెద్దలును. 17 పేళ్లచేత వివరింపబడిన ఆ మనుష్యులను మోషే అహరోనులు పిలుచుకొని రెండవ నెల మొదటి తేదిని
సర్వ సమాజమును కూర్చెను. 18 ఇరువది ఏండ్లు మొదలుకొని పై ప్రాయముగలవారు తమ తమ వంశావళులనుబట్టి తమ తమ
వంశములను తమ తమ పితరుల కుటుంబములను, తమ తమ పెద్దల సంఖ్యను తెలియచెప్పగా 19 యెహోవా అతనికి ఆజ్ఞాపించినట్లు
సీనాయి అరణ్యములో మోషే వారిని లెక్కించెను. 20 ఇశ్రాయేలు ప్రథమ కుమారుడైన రూబేను పుత్రుల వంశావళి. తమ తమ వంశ
ములో తమ తమ పితరుల కుటుంబములలో ఇరువది యేండ్లు మొదలుకొని పైప్రాయము కలిగి సేనగా వెళ్లువారందరి సంఖ్యను తెలియ
చెప్పగా రూబేను గోత్రములో లెక్కింపబడినవారు నలుబది యారువేల ఐదువందల మంది యైరి. 21 షిమ్యోను పుత్రుల వంశావళి.
తమ తమ వంశము లలో తమ తమ పితరుల కుటుంబములలో 22 ఇరువదియేండ్లు మొదలుకొని పైప్రాయము కలిగి సేనగా వెళ్లు
వారందరి పెద్దల సంఖ్యను తెలియచెప్పగా 23 షిమ్యోను గోత్రములో లెక్కింపబడినవారు ఏబది తొమ్మిదివేల మూడు వందలమంది
యైరి. 24 గాదు పుత్రుల వంశావళి. తమతమ వంశములలో తమ తమ పితరుల కుటుంబములలో ఇరువది యేండ్లు మొదలుకొని
పైప్రాయము కలిగి సేనగా వెళ్లువారందరి సంఖ్యను తెలియచెప్పగా 25 గాదు గోత్రములో లెక్కింప బడినవారు నలుబది యైదువేల
ఆరువందల ఏబదిమంది యైరి. 26 యూదా పుత్రుల వంశావళి. తమ తమ వంవములో తమ తమ పితురుల కుంటుంబములలో
ఇరువది యేండ్లు మొదలు కొని పైప్రాయము కలిగి సేనగా వెళ్లువారందరి సంఖ్యను తెలియచెప్పగా 27 యూదా గోత్రములో లెక్కింప
బడినవారు డెబ్బది నాలుగావేల ఆరువందలమంది యైరి. 28 ఇశ్శాఖారు పుత్రుల వంశావళి. తమ తమ వంశములలో తమ తమ
పితరుల కుటుంబములలో ఇరువది యేండ్లు మొదలుకొని పైప్రాయము కలిగి సేనగా వెళ్లువారందరి సంఖ్యను తెలియచెప్పగా
29 ఇశ్శాఖారు గోత్రములో లెక్కింపబడిన వారు ఏబది నాలుగువేల నాలుగువందల మంది యైరి. 30 జెబూలూను పుత్రుల వంశావళి.
తమ తమ వంశములలో తమ తమ పితరుల కుటుంబములలో ఇరువదియేండ్లు మొదలుకొని పైప్రాయము కలిగి సేనగా వెళ్లువారందరి
సంఖ్యను తెలియచెప్పగా 31 జెబూలూను గోత్రములో లెక్కింపబడిన వారు ఏబది యేడువేల నాలుగువందల మందియైరి. 32యోసేపు
పుత్రుల వంశావళి, అనగా ఎఫ్రాయిము పుత్రుల వంశావళి. తమ తమ వంశములలో తమ తమ పితరుల కుటుంబములలో ఇరువది
యేండ్లు మొదలుకొని పైప్రాయము కలిగి సేనగా వెళ్లువారందరి సంఖ్యను తెలియచెప్పగా33 యోసేపు గోత్రములో లెక్కింపబడిన వారు
నలుబది వేల ఐదువందలమంది యైరి. 34 మనష్షే పుత్రుల వంశావళి. తమ తమ వంశములలో తమ తమ పితరుల కుటుంబము
లలో ఇరువది యేండ్లు మొదలుకొని పైప్రాయము కలిగి సేనగా వెళ్లువారందరి సంఖ్యను తెలియచెప్పగా 35 మనష్షే గోత్రములో

లెక్కింప బడినవారు ముప్పది రెండువేల రెండువందలమంది యైరి. 36 బెన్యామీను పుత్రుల వంశావళి. తమ తమ వంశములలో తమ
తమ పితరుల కుటుంబములలో ఇరువదియేండ్లు మొదలుకొని పై ప్రాయము కలిగి సేనగా వెళ్లువారందరి సంఖ్యను తెలియచెప్పగా
37 బెన్యామీను గోత్రములో లెక్కింపబడిన వారు ముప్పదియైదువేల నాలుగువందల మంది యైరి. 38 దాను పుత్రుల వంశావళి. తమ
తమ వంశములలో తమ తమ పితరుల కుటుంబములలో ఇరువది యేండ్లు మొదలుకొని పైప్రాయము కలిగి సనగా వెళ్లువారందరి
సంఖ్యకు తెలియచెప్పగా39 దానుగోత్రములో లెక్కింపబడినవారు ఆరువది రెండువేల ఏడువందలమంది యైరి. 40 ఆషేరు పుత్రుల
వంశావళి. తమ తమ వంశములలో తమ తమ పితరుల కుటుంబములలో ఇరువది యేండ్లు మొదలుకొని పై ప్రాయము కలిగి సేనగా
వెళ్లువారందరి సంఖ్యను తెలియచెప్పగా 41 ఆషేరు గోత్రములో లెక్కింపబడినవారు నలువది యొకవేయి ఐదువందలమంది యైరి.
42 నఫ్తాలి పుత్రుల వంశావళి. తమ తమ వంశములలో పితరుల కుటుంబములలో ఇరువది యేండ్లు మొదలుకొని పై ప్రాయము కలిగి
సేనగా వెళ్లువారందరి సంఖ్యను తెలియచెప్పగా43నఫ్తాలి గోత్రములో లెక్కింపబడినవారు ఏబదిమూడువేల నాలుగువందలమంది యైరి.

**Numbers 1** : ***The numbering of the Israelites.*** 1:1 And the LORD spake unto Moses in the wilderness of Sinai, in the tabernacle of the congregation, on the first *day* of the second month, in the second year after they were come out of the land of Egypt, saying, 1:2 Take ye the sum of all the congregation of the children of Israel, after their families, by the house of their fathers, with the number of *their* names, every male by their polls; 1:3 From twenty years old and upward, all that are able to go forth to war in Israel: thou and Aaron shall number them by their armies. 1:4 And with you there shall be a man of every tribe; every one head of the house of his fathers. 1:5 And these *are* the names of the men that shall stand with you: of *the tribe of* Reuben; Elizur the son of Shedeur. 1:6 Of Simeon; Shelumiel the son of Zurishaddai. 1:7 Of Judah; Nahshon the son of Amminadab. 1:8 Of Issachar; Nethaneel the son of Zuar. 1:9 Of Zebulun; Eliab the son of Helon. 1:10 Of the children of Joseph: of Ephraim; Elishama the son of Ammihud: of Manasseh; Gamaliel the son of Pedahzur. 1:11 Of Benjamin; Abidan the son of Gideoni. 1:12 Of Dan; Ahiezer the son of Ammishaddai. 1:13 Of Asher; Pagiel the son of Ocran. 1:14 Of Gad; Eliasaph the son of Deuel. 1:15 Of Naphtali; Ahira the son of Enan. 1:16 These *were* the renowned of the congregation, princes of the tribes of their fathers, heads of thousands in Israel. 1:17 And Moses and Aaron took these men which are expressed by *their* names: 1:18 And they assembled all the congregation together on the first *day* of the second month, and they declared their pedigrees after their families, by the house of their fathers, according to the number of the names, from twenty years old and upward, by their polls. 1:19 As the LORD commanded Moses, so he numbered them in the wilderness of Sinai. 1:20 And the children of Reuben, Israel's eldest son, by their generations, after their families, by the house of their fathers, according to the number of the names, by their polls, every male from twenty years old and upward, all that were able to go forth to war; 1:21 Those that were numbered of them, *even* of the tribe of Reuben, *were* forty and six thousand and five hundred. 1:22 Of the children of Simeon, by their generations, after their families, by the house of their fathers, those that were numbered of them, according to the number of the names, by their polls, every male from twenty years old and upward, all that were able to go forth to war; 1:23 Those that were numbered of them, *even* of the tribe of Simeon, *were* fifty and nine thousand and three hundred. 1:24 Of the children of Gad, by their generations, after their families, by the house of their fathers, according to the number of the names, from twenty years old and upward, all that were able to go forth to war; 1:25 Those that were numbered of them, *even* of the tribe of Gad, *were* forty and five thousand six hundred and fifty. 1:26 Of the children of Judah, by their generations, after their families, by the house of their fathers, according to the number of the names, from twenty years old and upward, all that were able to go forth to war; 1:27 Those that were numbered of them, *even* of the tribe of Judah, *were* threescore and fourteen thousand and six hundred. 1:28 Of the children of Issachar, by their generations, after their families, by the house of their fathers, according to the number of the names, from twenty years old and upward, all that were able to go forth to war; 1:29 Those that were numbered of them, *even* of the tribe of Issachar, *were* fifty and four thousand and four hundred. 1:30 Of the children of Zebulun, by their generations, after their families, by the house of their fathers, according to the number of the names, from twenty years old and upward, all that were able to go forth to war; 1:31 Those that were numbered of them, *even* of the tribe of Zebulun, *were* fifty and seven thousand and four hundred. 1:32 Of the children of Joseph, *namely,* of the children of Ephraim, by their generations, after their families, by the house of their fathers, according to the number of the names, from twenty years old and upward, all that were able to go forth to war; 1:33 Those that were numbered of them, *even* of the tribe of Ephraim, *were* forty thousand and five hundred. 1:34 Of the children of Manasseh, by their generations, after their families, by the house of their fathers, according to the number of the names, from twenty years old and upward, all that were able to go forth to war; 1:35 Those that were numbered of them, *even* of the tribe of Manasseh, *were* thirty and two thousand and two hundred. 1:36 Of the children of Benjamin, by their generations, after their families, by the house of their fathers, according to the number of the names, from twenty years old and upward, all that were able to go forth to war; 1:37 Those that were numbered of them, *even* of the tribe of Benjamin, *were* thirty and five thousand and four hundred. 1:38 Of the children of Dan, by their generations, after their families, by the house of their fathers, according to the number of the names, from twenty years old and upward, all that were able to go forth to war; 1:39 Those that were numbered of them, *even* of the tribe of Dan, *were* threescore and two thousand and seven hundred. 1:40 Of the children of Asher, by their generations, after their families, by the house of their fathers, according to the number of the names, from twenty years old and upward, all that were able to go forth to war; 1:41 Those that were numbered of them, *even* of the tribe of Asher, *were* forty and one thousand and five hundred. 1:42 Of the children of Naphtali, throughout their generations, after their families, by the house of their fathers, according to the number of the names, from twenty years old and upward, all that were able to go forth to war; 1:43 Those that were numbered of them, *even* of the tribe of Naphtali, *were* fifty and three thousand and four hundred.

## లెక్కింపబడినవారు

44 వీరు లెక్కింపబడినవారు, అనగా మోషేయు అహరోనును తమ తమ పితరుల కుటుంబములబట్టి ఒక్కొక్కడుగా ఏర్పడిన ప్రధానులును లెక్కించినవారు. 45 అట్లు ఇశ్రాయేలీయులలో తమ తమ పితరుల కుటుంబముల చొప్పున లెక్కింపబడిన వారందరు, అనగా ఇరువది యేండ్లు మొదలుకొని పైప్రాయము కలిగి సేనగాబయలు వెళ్లిన ఇశ్రాయేలీయులందరు 46 లెక్కింపబడి ఆరులక్షల మూడువేల ఐదువందల ఏబదిమంది యైరి.

***The number of the people.*** (1:44 These *are* those that were numbered, which Moses and Aaron numbered, and the princes of Israel, *being* twelve men: each one was for the house of his fathers. 1:45 So were all those that were numbered of the children of Israel, by the house of their fathers, from twenty years old and upward, all that were able to go forth to war in Israel; 1:46 Even all they that were numbered were six hundred thousand and three thousand and five hundred and fifty.

## లెక్కింపబడనివారు.

47 అయితే లేవీయులు తమ పితరుల గోత్రము చొప్పున వారితో పాటు లెక్కింపబడలేదు. 48 ఏలయనగా యెహోవా మోషేతో ఈలాగు సెలవిచ్చియుండెను– నీవు లేవీగోత్రమును లెక్కింపకూడదు. 49 ఇశ్రాయేలీయుల మొత్తమునకు వారి మొత్తమును చేర్చకూడదు. 50 నీవు సాక్ష్యపు గుడారము మీదను దాని ఉపకరణములన్నిటిమీదను దానిలో చేరిన వాటన్నిటిమీదను లేవీయులను నియమింపుము. వారే మందిరమును దాని ఉపకరణములన్నిటిని మోయవలెను. వారు మందిరపు సేవ చేయుచు దానిచుట్టు దిగవలసినవారై యుందురు. 51 మందిరము సాగబోవునప్పుడు లేవీయులే దాని విప్పవలెను, మందిరము దిగునప్పుడు లేవీయులే దాని వేయవలెను. అన్యుడు సమీపించినయెడల వాడు మరణశిక్ష నొందును. 52 ఇశ్రాయేలీయులు తమ తమ సేనల చొప్పున ప్రతివాడును తన తన పాళెములో త న తన ధ్వజము నొద్ద దిగవలెను. 53 ఇశ్రాయేలీయుల సమాజముమీద కోపము రాకుండునట్లు లేవీయులు సాక్ష్యపు గుడారము చుట్టు దిగవలెను; వారు సాక్ష్యపు గుడారమును కాపాడవలెను. 54 యెహోవా మోషేకు ఆజ్ఞాపించిన వాటన్నిటిని తప్పకుండ ఇశ్రాయేలీయులు చేసిరి.

***The Levites not numbered with the rest.*** 1:47 But the Levites after the tribe of their fathers were not numbered among them. 1:48 For the LORD had spoken unto Moses, saying, 1:49 Only thou shalt not number the tribe of Levi, neither take the sum of them among the children of Israel: 1:50 But thou shalt appoint the Levites over the tabernacle of testimony, and over all the vessels thereof, and over all things that *belong* to it: they shall bear the tabernacle, and all the vessels thereof; and they shall minister unto it, and shall encamp round about the tabernacle. 1:51 And when the tabernacle setteth forward, the Levites shall take it down: and when the tabernacle is to be pitched, the Levites shall set it up: and the stranger that cometh nigh shall be put to death. 1:52 And the children of Israel shall pitch their tents, every man by his own camp, and every man by his own standard, throughout their hosts. 1:53 But the Levites shall pitch round about the tabernacle of testimony, that there be no wrath upon the congregation of the children of Israel: and the Levites shall keep the charge of the tabernacle of testimony. 1:54 And the children of Israel did according to all that the LORD commanded Moses, so did they.